# FORUM FOR GOOD GOVERNANCE

REGISTRATION NO. 653/2009

President :
**M. Padmanabha Reddy** I.F.S.(R)

Vice President :
**S. Gopal Reddy** I.P.S.(R)

Secretary :
**Soma Srinivas Reddy** B.E
Founder: M/s. SSREC

Joint Secretary :
**P. Bhaskar Reddy**
Managing Partner
PBR Select / Social Activist

Treasurer :
**N. Sridevi**
Advocate

Executive Committee :

**P.K. Jha** I.F.S.(R)

**T. Vivek**
Former Member, TGPSC

**Capt. M. Suresh Reddy** B.E
(Retd. IAF)

**V. Arvind Reddy**
All India Sarva Seva Sangh
President

**M. Venkata Rao** C.T.O.(R)

**C. Vishnuvardhan Reddy**
Organic Farmer / Builder

**M. Nikhil Reddy** M.B.A.(F)
Industrialist


హైదరాబాదు
15-11-2024

L. No. FGG/CM/REP/ 145 /2024

గౌ// ముఖ్యమంత్రి
తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాదు

అయ్యా !

అక్రమ కట్టడాలతో ప్రణాళికా బద్ధంగా పట్టణాలు అభివృద్ధి చెందడం లేదు. అలాగే అక్రమ కట్టడాలతో ప్రజలకు చాలా ఇబ్బందులు కలుగుతున్నాయి. మునిసిపల్ అధికారులు అక్రమ కట్టడాలను గుర్తించి చర్యలు తీసుకునే సందర్భంలో బిల్డర్‌లు న్యాయస్థానాలను ఆశ్రయించి స్టే ఆర్డర్‌లు తెచ్చుకొని అక్రమ కట్టడాలు పూర్తి చేయడమే కాకుండా అమ్మడం జరుగుతుంది. విషయాలు తెలియని అమాయకులు ఇట్టి అక్రమ కట్టడాలు కొని చాలా ఇబ్బందులకు లోనవుతున్నారు. చాలా సందర్భాలలో బిల్డర్‌లు బిల్డింగ్ నిబంధనలు పట్టించుకోకుండా నిర్మాణాలు జరిపి అట్టి కట్టడాలలో నివసించే వారికి ప్రాణాపాయ పరిస్థితులు కలిపిస్తున్నారు.

అక్రమ కట్టడాల నిర్మాణం ఆదిలోనే ఆపివేయడానికి అలాగే కేసుల విచారణ త్వరితగతిన పూర్తిచేయడానికి, తెలంగాణ ప్రభుత్వం 2016 లో మునిసిపల్ బిల్డింగ్ ట్రిబ్యునల్ ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో జిల్లా జడ్జి చైర్‌పర్సన్‌గా డైరెక్టర్ టౌన్ ప్లానింగ్ అధికారి సభ్యులుగా ఉండి ప్రజల నుంచి మునిసిపల్ అధికారులు కట్టడాలపై ఇచ్చిన నోటీసులు పరిశీలించి పరిష్కరిస్తారు. అంటే ప్రజలకు మునిసిపాలిటీకి మధ్య వారధిగా ట్రిబ్యునల్ ఉంటుంది. కాని చైర్‌పర్సన్ అలాగే సాంకేతిక సభ్యుల నియామకం చేయకపోవడంతోగత 6 సంవత్సరాలుగా ట్రిబ్యునల్ కాగితాలకే పరిమితమైంది.

Contd......2

H. No. 6-1-69, Flat No.204, G.K.R. Mansion, Lakdikapool, Saifabad, Hyderabad – 500004, TS, India
Phone: 040-23230334, E-mail: ffggapindia@gmail.com, Website: www.fggindia.org

ఎంతకూ ప్రభుత్వంలో చలనం లేనందున 2019లో ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ హైకోర్టులో పిల్ (113/2019) వేయడం జరిగింది. ట్రిబ్యునల్ పనిచేయకపోవడంపై హైకోర్టు తీవ్రంగా పరిగణించింది. చివరకు తేది 27-4-2022 నాడు విచారణ సందర్భంలో ప్రభుత్వ న్యాయవాది నాలుగు వారాలలో ట్రిబ్యునల్ చైర్‌పర్సన్ మరియు సాంకేతిక సభ్యుల నియామకం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. హైకోర్టు వారు ట్రిబ్యునల్ చైర్మన్ నియామకానికి ముగ్గురు విశ్రాంత జడ్జిల పేర్లు కూడ పంపినా ప్రభుత్వంలో చర్యలు లేవు.

అక్రమ కట్టడాలకు అడ్డుకట్ట వేయుటకు తెలంగాణ ప్రభుత్వం హైడ్రా సంస్థను నెలకొల్పింది. హైడ్రా వారు పెద్ద ఎత్తున అక్రమ కట్టడాల కూల్చివేత మొదలుపెట్టడం ఇది రాజకీయ దుమారం లేపడం చివరకు బాధితులు న్యాయస్థానాలను ఆశ్రయించడం వరకు వెళ్ళింది. రాష్ట్రప్రభుత్వము 2016లోనే ట్రిబ్యునల్ ఏర్పాటు చేసి ఉంటే ఇన్ని అక్రమ కట్టడాలు వెలిసేవి కావు. హైడ్రాను నియమించే అవసరము ఉండేది కాదు. అలాగే బాధితులు హైకోర్టు వరకు వెళ్ళే పని తప్పేది.

బిల్డింగ్ ట్రిబ్యునల్ చైర్‌పర్సన్, సాంకేతిక సభ్యులు మరియు ఇతర సిబ్బందిని తక్షణమే నియమించి ట్రిబ్యునల్ నడిచే విధంగా చర్యలు చేపట్టాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ గౌ// ముఖ్యమంత్రి గారిని గారిని కోరుతుంది.

భవదీయుడు

యం. పద్మనాభరెడ్డి

అధ్యక్షులు

ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్

**Encl :** High Court Order

ఈనాడు
epaper.eenadu.net

# బిల్డింగ్ ట్రైబ్యునల్‌కు సభ్యులను నియమించాలి

## సీఎంకు ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ లేఖ

ఈనాడు, హైదరాబాద్: అక్రమ కట్టడాలకు ఆదిలోనే అడ్డుకునే ఉద్దేశంతో ప్రతిపాదించిన మున్సిపల్ బిల్డింగ్ ట్రైబ్యునల్‌కు వెంటనే చైర్‌పర్సన్‌తోపాటు ఇతర సభ్యులను నియమించాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ అధ్యక్షుడు ఎం.పద్మనాభరెడ్డి సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు. ఈ మేరకు ఆయన శుక్రవారం సీఎంకు లేఖ రాశారు. అక్రమ కట్టడాలను నిరోధించే ఉద్దేశంతో 2016లో అప్పటి ప్రభుత్వం మున్సిపల్ బిల్డింగ్ ట్రైబ్యునల్‌ను ఏర్పాటు చేసిందని ఆ లేఖలో పేర్కొన్నారు. అధికారులు అక్రమ కట్టడాలను గుర్తించినా కొంతమంది నిర్మాణదారులు నిబంధనలకు విరుద్ధంగా అమ్ముకుంటున్నారని, ఈ విషయం తెలియక కొనుక్కున్న అమాయకులు మోసపోతున్నారని, దీనికి అడ్డుకట్ట వేసే ఉద్దేశంతో ట్రైబ్యునల్ ఏర్పాటు చేశారని పద్మనాభరెడ్డి వెల్లడించారు. జిల్లా జడ్జి చైర్‌పర్సన్‌గా, టౌన్‌ప్లానింగ్ అధికారులు సభ్యులుగా ఉండే ఈ ట్రైబ్యునల్ కాగితాలకే పరిమితమైందని, చైర్‌పర్సన్‌ను, సభ్యులను నియమించకపోవడంపై 2019లో హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిందన్నారు. అనంతరం ట్రైబ్యునల్ చైర్‌పర్సన్, ఇతర సాంకేతిక సభ్యులను నియమిస్తామని ప్రభుత్వ న్యాయవాది హైకోర్టుకు తెలిపారన్నారు. ఈ మేరకు చైర్‌పర్సన్‌గా ముగ్గురు విశ్రాంత జిల్లా జడ్జీల పేర్లను హైకోర్టు సూచించిందని, అయినా ప్రభుత్వంలో చలనం లేదని ఆయన పేర్కొన్నారు. వెంటనే చైర్‌పర్సన్‌ను, సభ్యులను నియమించాలని పద్మనాభరెడ్డి తన లేఖలో కోరారు.

Date : 16/11/2024 EditionName : GREATER HYDERABAD PageNo :

# మున్సిపల్ బిల్డింగ్ ట్రైబ్యునల్‌కు చైర్మన్‌ను నియమించండి:ఎఫ్‌జీజీ

హైదరాబాద్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): అక్రమ కట్టడాల కేసులను విచారించడానికి 2016లో ఏర్పాటు చేసిన మున్సిపల్ బిల్డింగ్ ట్రైబ్యునల్‌కు చైర్మన్, సభ్యులను నియమించాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్(ఎఫ్‌జీజీ) డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డికి ఎఫ్‌జీజీ అధ్యక్షుడు ఎం.పద్మనాభరెడ్డి లేఖ రాశారు. మున్సిపల్ అధికారులు అక్రమ కట్టడాలను గుర్తించి, చర్యలు తీసుకునే సందర్భంలో బిల్డర్లు న్యాయస్థానాలను ఆశ్రయించి స్టే ఆర్డర్లు తెస్తున్నారని తెలిపారు. ఇలాంటి వివాదాస్పద కట్టడాల గురించి తెలియని అమాయకులు ఫ్లాట్లను కొనుగోలు చేసి నష్టపోతున్నారని వివరించారు. అదే ట్రైబ్యునల్ ఉంటే ఇలాంటి కేసులను విచారించి, ఆదిలోనే కట్టడి చేస్తుందని తెలిపారు. జిల్లా రిటైర్డు జడ్జి చైర్మన్‌గా ఉండే ఈ ట్రైబ్యునల్‌కు ఇప్పటివరకు చైర్మన్‌ను, సభ్యులను నియమించలేదని పేర్కొన్నారు.

సాక్షి

# బిల్డింగ్ ట్రిబ్యునల్‌కు సిబ్బందిని నియమించండి

## ముఖ్యమంత్రికి ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ లేఖ

సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం 2016లో ఏర్పాటు చేసిన బిల్డింగ్ ట్రిబ్యునల్‌కు చైర్‌పర్సన్, సాంకేతిక సభ్యులు, ఇతర సిబ్బందిని నియమించాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ (ఎఫ్‌జీజీ) లేఖ రాసింది. 'అక్రమ కట్టడాల నిర్మాణాన్ని ఆదిలోనే ఆపివేయడానికి, అలాగే కేసుల విచారణ త్వరిత గతిన పూర్తయ్యేలా చూసేందుకు ప్రభుత్వం 2016లో మున్సిపల్ బిల్డింగ్ ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేసింది. అయితే సిబ్బంది నియామకం చేయకపోవడంతో 2019లో హైకోర్టులో పిల్ దాఖలు చేశాం. 2022, ఏప్రిల్‌లో నాలుగు వారాల్లో సిబ్బందిని నియమిస్తామని ప్రభుత్వం హైకోర్టుకు హామీ ఇచ్చింది. కానీ ఇప్పటివరకు నియామకం జరగలేదు. అక్రమ కట్టడాలకు అడ్డుకట్ట వేయడానికి ప్రభుత్వం హైడ్రాను నెలకొల్పింది. హైడ్రా కూల్చివేతలు రాజకీయ దుమారాన్ని లేపాయి. చివరకు బాధితులు న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్నారు. 2016లోనే ట్రిబ్యునల్‌కు సిబ్బందిని నియమించి ఉంటే ఈ పరిస్థితి ఉండేది కాదు. ఇప్పటికైనా నియామకం చేపట్టాలని కోరుతున్నాం'అని లేఖలో పేర్కొన్నారు.

16/11/2024 | Hyderabad (Hyderabad) | Page : 14
Source : https://epaper.sakshi.com/

వార్త

16 Nov 2024 - Page 6

# అక్రమ కట్టడాల నిర్మూలనకు బిల్డింగ్ ట్రిబ్యునల్ అవసరం

## సిఎం రేవంత్‌రెడ్డికి ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ లేఖ

**హైదరాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త:**రాష్ట్రంలో అడ్డుఅదుపు లేకుండా పెరిగిపోతున్న అక్రమ కట్టడాల నిర్మూలనకు వెంటనే ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేయాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు ఆ సంస్థ కార్యదర్శి పద్మనాభ రెడ్డి సిఎం రేవంత్ రెడ్డికి ఈ మేరకు శుక్రవారం లేఖ రాశారు. రాష్ట్రంలో అక్రమ కట్టడాలను ఆపడానికి, దీనికి సంబంధించి వున్న కేసుల విచారణకు 2016లో మున్సిపల్ బిల్డింగ్ ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేశారని, రాష్ట్ర స్థాయితో పాటు జి ల్లాల స్థాయిలో ఏర్పాటైన ఈ ట్రిబ్యునల్‌లో జిల్లా జడ్జి ఛైర్ పర్సన్‌గా టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ సభ్యుడుగా వుంటూ ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను పరిశీలించి తగిన చర్యలు తీసుకునేవిధంగా ఏర్పాట్లు జరిగాయని ఆయన తెలిపారు. అయితే ఇప్పటి వరకు ఛైర్‌పర్సన్‌తో పాటు ఇతర సభ్యులను నియమించక పోవడంతో ట్రిబ్యునల్ ఆరేళ్లుగా కాగితాలకే పరిమితమయ్యిందని ఆయన వెల్లడించారు. దీనిపై 2019లో ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ హైకోర్టులో పిల్ వేయగా దీనిపై హైకోర్టు తీవ్రంగా స్ప ందించడంతో నాలుగు వారాల్లో ఈ నియామకం చేస్తామని సర్కారు అప్పట్లో హామీ ఇచ్చిందని పద్మనాభ రెడ్డి తెలిపారు. ఇదే సమయంలో ట్రిబ్యునల్ ఏర్పాటుకుగా నూ హైకోర్టు ముగ్గురు విశ్రాంత జడ్జిల పేర్లు సూచించినా ప్రభుత్వం ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని ఆయన వాపోయారు. అక్రమ కట్టడాల అడ్డుకట్టకు సర్కారు ఇ టీవల హైడ్రాను ఏర్పాటు చేసిందని, దీనివల్ల రాజకీయంగా దుమారం రేగుతోందని ఆయన తెలిపారు. 2016లోనే ప్రభుత్వం ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేసివుంటే నేడు రాష్ట్రంలో అక్రమ కట్టడాల సమస్య ఈ స్థాయికి వచ్చి వుండేది కాదని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో వెంటనే బిల్డింగ్ ట్రిబ్యునల్‌ను, సాంకేతిక సభ్యులతో పాటు ఇతర సిబ్బందిని వెంట నే సర్కారు నియమించి, ఇది సవ్యంగా పనిచేసేలా చూడాలని పద్మనాభ రెడ్డి సిఎం రేవంత్‌రెడ్డిని కోరారు.